18 సూర్య వ వసంతంలోకి ...
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 15 ఫిబ్రవరి 2025 పేజీలు : 10

## రానున్న వేసవిలో...
# నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- అధికారులకు కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14) : రానున్న వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి త్రాగునీటి సరఫరాపై సంబంధిత ఏఈలు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

# 4 నెలల్లో 2సార్లు బదిలీలు

- గత 4 నెలల క్రితం మున్సిపల్ ఉద్యోగులను ఒక సెక్షన్ నుండి మరో సెక్షన్‌కి మార్పు
- నాడు బదిలీ చేసిన వారిని నేడు మునుపటి సెక్షన్లకే బదిలీలు
- ఎవరు ఏ సెక్షన్లలో ఉంటున్నారో తెలియక సతమతమవుతున్న పట్టణ ప్రజలు
- మున్సిపల్ అధికారి తీరుపై పట్టణ ప్రజల నుండి విమర్శలు



వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14)ః అవినీతి అక్రమాలకు వికారాబాద్ మున్సిపల్ అడ్డాగా మారింది. మున్సిపల్‌లో ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ సెక్షన్‌లలో ఎక్కడ చూసినా అవినీతి మరకలే కనిపిస్తున్నాయి. అంతేకాకుండా మున్సిపల్‌లోని కొం దరు అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిం చడంతో పట్టణ ప్రజలకు, మున్సిపల్ ఉద్యోగులకు తల నొప్పిగా మారింది. మిగతా 3లో

## విద్యార్థులను వార్డెన్లు తమ
# సొంత పిల్లలుగా భావించాలి

- వారికి ఆరోగ్యకరమైన ఆహారం అందించాలి : సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14)ః ల్లాలో ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులను వార్డెన్లు తమ స్వంత పిల్లలుగా బావించి వారికీ ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని రాష్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు జిల్లాలోని 104 ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ప్రభుత్వ, గురుకుల వసతి గృహాలకు శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, గార్లతో కలిసి రూ. 25 లక్షల విలువైన వంట సామాగ్రిని వార్డెన్ లకు పంపిణీ. చేశారు. మిగతా 3లో

# అభివృద్ధిలో పోటీపడదాం..

- గ్రామాలకు మహర్ధశ తెద్దాం : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : ఒకరి కొకరు పోటీపడి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని హాజిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంబించారు. ముందుగా రు. 15 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులను ప్రారంబించిన ఎమ్మెల్యే, రు.5 లక్షలతో మహిళా సమాఖ్య భవనం మరమ్మత్తు పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరంగా పనిచేస్తామని, గ్రామాలలో సీసీరోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి వంటి అవసరాల కోసం ఇబ్బంది పడవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలకు మహర్దశ పట్టనుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ జంగమ్మ, ఉప సర్పంచ్ సింగారం సుదర్శన్, ఎఈ గోపాల్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# క్షణికావేశం తల్లిదండ్రులకు తీరని శోకం

- పెరుగుతున్న ఆత్మహత్యలు - అర్ధాంతరంగా ముగుస్తున్న జీవితాలు - సమయం తీరికలేక మనోవేదనతో ఆత్మహత్యకు పాల్పడుతున్న వైనం - ఆత్మహత్యలు చేసుకోకుండా తమ పిల్లలకు ధైర్యమివ్వని తల్లిదండ్రులు



సీఎంఆర్ కళాశాలలో ఆత్మహత్యకు ప్రయత్నించిన విద్యార్థిని (ఫైల్ ఫోటో)

3 లో

సృష్టిలో వెలకట్టలేనిది, అత్యంత విలువైంది ప్రాణం. నిత్య జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు, సవాళ్లకు పరిష్కారాలు కనుగొనే అవకాశం ఉన్నప్పటికీ కొందరు చిన్న చిన్న విషయాలకే మనోధైర్యాన్ని కోల్పోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. సమస్య ఏదైనా పరిష్కారం వైపు ఓర్పుగా అడుగులు వేయాలే తప్ప... భయపడి బలవన్మరణానికి పాల్పడితే.. తమను నమ్ముకున్న వారి పరిస్థితి ఏమిటో భవిష్యత్తులో ఉంచుకోవాలి. తమపై ఆధారపడిన తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను గుర్తు చేసుకుంటే.. ఎంతటి కష్టం ఎదురైనా అలవోకగా జయించవచ్చని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు.

# బీజేఎంసీలో రోడ్లపై ప్రమాదకరంగా మారిన ఫ్లెక్సీలు

- రోజుల తరబడి ఫ్లెక్సీలు ఉన్నప్పటికీ తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం
- దీంతో ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- ఇప్పటికైనా తొలగించాలని కోరుతున్న వాహనదారులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : రాజకీయ నాయకుల అత్యుత్సాహంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నాయకుల పైశాచికత్వంతో వారు చేసే పనుల కారణంగా సామాన్యుడు ఇబ్బందులు పడుతున్నారు. మిగతా 2లో

# నేడు కలకొండ కనకదుర్గా ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం

## భక్తులంతా తరలివచ్చి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలి : మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): మాడ్గుల మండలం కలకొండ కనదుర్గా ఆలయ 19వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయకమిటి, గ్రామస్థుల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఉదయం 9గంటలకు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య దేవీత్రయ యజ్ఞం, మహాగణపతిపూజ, పుణ్యాహవాచనము, మంతపారాధన, దీక్షా కంకణధారణ, ఋత్విక్‌రణము, పంచగవ్య ప్రాశన, ధ్వజపతాకావిష్కరణ, అఖండ దీపారాధన, వేదికా పూజలు, అగ్నిప్రతిష్ట, మహాసరస్వతీ హవనము, భగవద్గీత హవనము, మహానివేదన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం 6గంటలకు అమ్మవారికి కుంకుమార్చన, ప్రదోశపూజలు, మంత్రపుష్పం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల గురించి గ్రామ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి వివరించారు.



కలకొండలో రెండు రోజులపాటు నిర్వహించే వార్షికోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం 11-30గంటలకు పార్వతీ, పరమేశ్వరుల కళ్యాణాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, అన్ని గ్రామాల ప్రజలు తరలివచ్చి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన కోరారు.

# సుష్మాస్వరాజ్‌కు నివాళులర్పించిన బీజేపీ నాయకులు




చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 14): బీజేపీ దివంగత కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ జయంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్లలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు దివంగత మాజీ కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ ప్రజలు ఆమెను చిరకాలంగా గుర్తించుకుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆమె చేసిన కృషి అభినందనీయమన్నారు. అనంతరం పుల్వామా దాడిలో అమరులైన వీరజవాన్‌లకు నివాళులర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, నాయకులు ఆడేట్ల శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీజేఎంసీలో రోడ్లపై ప్రమాదకరంగా మారిన ఫ్లెక్సీలు

**మొదటిపేజీ తరువాయి...** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బీజాపూర్ జాతీయ రహదారిపై ఈ మధ్యకాలంలో కార్పోరేషన్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. దీంతో రాజకీయ నాయకులు పోటా పోటీగా టిప్పుఖాన్ నుంచి పోలీసు అకాడమీ వరకు రోడ్డుకు మధ్యలో ఉన్న చెట్లకు, విద్యుత్ స్తంభాలకు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికి ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసి సుమారు వారం రోజులు గడుస్తుంది. అయినా ఆ ఫ్లెక్సీలను మాత్రం మున్సిపల్ అధికారులు తొలగించడం లేదు. దీంతో అవి వాహనాల వేగానికి ఒరిగిపోయి వేగంగా వచ్చే వాహనాలపై పడుతున్నాయి. ఫ్లెక్సీలు పడుతుండటంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఆ ఫ్లెక్సీలు అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులవి కావ డంతో కార్పోరేషన్ సిబ్బంది సైతం వాటిని తొలగించడానికి జంకుతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రజలు తెలుపుతున్నారు. రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పటికీ వాటిని తొలగించకుండా అధికారులు చోద్యం చూడటం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సామాన్యుడు ఒక్క చిన్న ఫ్లెక్సీ కడితే వారి ప్రతాపం చూపే అధికారులు ప్రజా ప్రతినిధులు అడ్డగోలుగా వ్యవహరించినా వారిపై చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు రహదారిపై ఉన్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# రానున్న వేసవిలో... నీటి ఎద్దడి లేకుండా చర్యలు

**మొదటిపేజీ తరువాయి...** జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్ ఇంట్రా త్రాగునీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు వాటర్ స్టోరేజ్ ఇబ్బందులు తదితర అంశాలపై కలెక్టర్ డివిజన్ వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ఇంట్రాలో లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రస్తుత నిధులతో పైప్ లైన్లు చిన్న చిన్న మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలని తెలిపారు. మండల మున్సిపల్ పరిధిలో సమన్వయంతో పనిచేసే రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సూచించారు. గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా నివాస ప్రాంతాలకు త్రాగునీరు అందే విధంగా పనులు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా నీటి పంపులు,మోటర్లు, వాల్వ్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలు నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నీటి సరఫరా గావించాలని తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇఇ రాజేశ్వర్, ఏఇలు, డిఇలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడిపై దాడి - కేసు నమోదు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): వికలాంగుడిపై దాడి చేసిన వ్యక్తిపై షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణంలోని లక్ష్మీనర్సింహ్మ కాలనీకి చెందిన వికలాంగుడు ఆర్ఎన్ రవీందర్ ఈ నెల 6 వ తేదీ రాత్రి ఇంట్లో ఉన్న సమయంలో ఇంజమూరి గోపాల్ ఇంట్లోకి చొరబడి దాడి చేశాడని శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాడి చేసే సమయంలో వికలాంగిడి తల్లి అడ్డుకోవడానికి వస్తే ఆమెపై సహితం కర్కశంగా వ్యవహరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాదితుడి ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# గుమ్మడవెల్లి పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 14): కందుకూరు మండలం గుమ్మడ వెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మా తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలను బోధించారు. చాత్రోపాధ్యాయులుగా హెడ్ మాస్టర్ శ్రావ్య,ఐఏఎస్ భాను, డీఈవో పావని, ఇందు ఎంఈవోలుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ ఉత్తమ ప్రతిభ కనభర్చిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మా నాయక్,కట్ట గోపాల్, ధనుంజయ, ప్రభాకర్, బాల్‌రాజ్, వెంకటేష్, అహ్మద్‌బి, అమృత, బాలాజీ, విజయదుర్గ,రాధిక, భరత్, అశ్వినీ,గ్రామ యువకులు మస్కు మహేష్, నాగటి శివకుమార్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ భగీరథ కాలనీలో కోట్ల రూపాయలు విలువచేసే పార్కు స్థలం కబ్జా

## ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు






తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 14) :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు భగీరథ కాలనీ సర్వే నంబర్ 267, 268 లో కాలనీ ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన సుమారు 240 గజాల పార్క్ స్థలాన్ని కొంతమంది కబ్జాదారులు అక్రమంగా కబ్జా చేసి కోట్ల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పల్ మార్లు స్థానిక మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసిన తమకేమి పట్టనట్టు వ్యవహరించడంతో తమ గోడును పట్టించుకునే వారెవరని కన్నీరు మున్నీరయ్యారు. ప్రజా ప్రతినిధి అయిన ఓ మాజీ కౌన్సిలర్ భర్త సహాయంతోనే కొందరు వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారని వాపోతున్నారు.ఈ కబ్జా విషయమై మున్సిపల్ అధికారులకు, పోలీస్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నుండి కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కబ్జాదారులు రెచ్చిపోయి మరింత పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానికంగా ఉండే కాలనీవాసులు కబ్జా స్థలంలోని నిర్మాణాలకు అడ్డుపడుతున్న వారిపట్ల కొంత మంది దురుసుగా ప్రవర్తించి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని కాపాడి తమకు న్యాయం చేయాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.



**భగీరథ కాలనీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి**

కాలనీలోని పార్కు స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన స్థలంలోనే గత కొన్ని సంవత్సరాలుగా వినాయక మండపాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఓ మాజీ కౌన్సిలర్ భర్త అండదండలతోనే కోట్ల విలువ కోట్ల రూపాయలు విలువ చేసే పార్కు స్థలాన్ని కొట్టేయాలని చూస్తున్నారు.అధికారులకు పల్ మార్లు ఫిర్యాదులు చేసిన ఎలాంటి స్పందన లేదు. కబ్జాకు గురవుతున్న పార్కు స్థలంపై ఎక్కడ ఫిర్యాదు చేస్తే కాలనీ వాసులకు న్యాయం జరుగుతుందో తోచని స్థితిలో ఉన్నాము.ఇప్పటికైనా కాలనీ వాసులపై దయ ఉంచి అధికారులు స్పందించాలని, పార్కు స్థలాన్ని కాపాడి, కాలనీ ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించి తమకు న్యాయం చేయాలి.



# గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేయడం హర్షణీయం

## కాంగ్రెస్ యువనాయకుడు ఏకుల మహేందర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 14): కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడం గర్వించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఏకుల మహేందర్ అన్నారు. శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ... మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గురువారం గుమ్మడవెల్లిలోని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమం నిర్వహించి, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కొరకు స్థలపరిశీలన చేశారని, గుమ్మడవెల్లి నుండి తిమ్మాపూర్ వరకు రోడ్డు విస్తీర్ణం, పోచమ్మ, ఎల్లమ్మ దేవాలయాల పునర్నిర్మాణానికి సహకరిస్తామని గ్రామస్తులకు హామీ ఇవ్వడం సంతోషకరమైన విషయమని మహేందర్ పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని, ముస్లీం మైనార్టీ స్మశానవాటిక ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసే విధంగా అధికారులను కోరారని తెలిపారు. గుమ్మడవెల్లి గ్రామంలో అభివృద్ధికై ప్రత్యేక చొరవ తీసుకుంటున్న కేఎల్ఆర్‌కు గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# క్షణికావేశం తల్లిదండ్రులకు తీరని శోకం



శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని అఖిల

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14):** పాఠశాల ప్రిన్సిపాల్ అవమానించిందని, ఇంట్లో వాళ్లు మందలించారని... భార్య కాపురానికి రాలేదని.. పరీక్షల్లో తప్పామని... కుటుంబ కలహాలు..ఆర్థిక సమస్యలు... ఉద్యోగ బాధ్యతల్లో ఒత్తిళ్లు.. ఉన్నత విద్యలో బ్యాక్ లాగ్స్ ఉండిపోయాయని.. ప్రేమ విఫలమైందని.. స్నేహితులు వంచించారని.. అనారోగ్య సమస్యలు.. వ్యసనాలకు బానిసలవడం.. ఇలా వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకుంటున్న వారి సంఖ్య ఇటీవల పెరుగుతోంది. చిన్న చిన్న విషయాలకే విభేదాలు.. గొడవలు.. ఉద్వేగం.. కుంగుబాటుతో కొంతమంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. సమస్యకు పరిష్కారం వెతుక్కునే సామర్థ్యం లేక, పరిష్కారానికి కొంత సమయం ఎదురు చూసే ధైర్యం లేక అర్ధాంతరంగానే తనువు చాలిస్తూ.. కన్నవారిని, నమ్ముకున్న వారిని పుట్టెడు దుఃఖంలోకి నెడుతున్నారు. తాజాగా మేడ్చల్ పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న అఖిల అనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరినీ కలచివేసింది. ఇలా గత నెల రోజుల వ్యవధిలోనే విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారంటే విద్యాసంస్థల పరిస్థితులు అర్థమవుతోంది. మరి కొంత మంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, త్రుటిలో ప్రాణాలతో బయటపడిన ఘటనలు ఉన్నాయి. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో అధిక శాతం మంది 16 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వయస్సు లోపు వారే ఉంటున్నారు. అయితే 50 ఏళ్ల వయస్సు పైబడిన వారిలో సైతం ఈ ధోరణి అధికంగా ఉంటోందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**తీరిక లేని జీవితాలు...:**

గతంలో ఉమ్మడి కుటుంబాలుండేవి. ఒకరి బాధను మరొకరు పంచుకునేవారు. పెద్దలు క్షణాల్లో సమస్యను పరిష్కరించి మేమున్నామని భరోసా ఇచ్చేవారు. ఇప్పుడు కాలం మారింది. ఉమ్మడి కుటుంబాల స్థానంలో చిన్న చిన్న కుటుంబాలు ఏర్పడ్డాయి. నేటి పరుగుల ప్రపంచంలో కుటుంబ సభ్యులను కూడా పట్టించుకోలేనంతగా ఆలోచనా విధానాలు మారిపోతున్నాయి. ఫలితంగా చిన్నచిన్న సమస్యలకే చాలా మంది ఆత్మస్థైర్యాన్ని కోల్పోతున్నారు. కుటుంబ సమస్యలు తలెత్తిన సమయంలో బాధలు మరొకరితో పంచుకోలేక వారిలో వారే కుంగిపోతూ ఆత్మహత్యల వైపు అడుగులు వేస్తున్నారు.

**అవగాహన లేక...:**

సమస్యలు ఎదురైనప్పుడు క్షణికావేశమే చాలా సందర్భాల్లో బలవన్మరణాలకు దారి తీస్తోంది. సమస్యలపై సరైన అవగాహన లేకపోవడం కూడా కారణమే. ఆత్మహత్య చేసుకోవాలనుకుంటున్న వారు సమస్యను తప్పించుకోవాలని చూస్తున్నారే తప్ప బతికి ఉన్న వారిని మరిన్ని సమస్యల్లోకి నెట్టేస్తున్నామన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఇంటి పెద్ద మరణిస్తే ఆ కుటుంబ పరిస్థితి అధ్వానంగా మారుతుంది. అల్లారుముద్దుగా పెంచుకున్న కన్న బిడ్డలు ఆత్మహత్య చేసుకుంటే తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తారు. అలాగే పెద్దలు బలవన్మరణాలకు పాల్పడితే.. వారిపై ఆధారపడిన భార్యాపిల్లలను ఓదార్చడం ఎవరి వల్ల కాదు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను పోరాడి పరిష్కరించుకోవాలే తప్ప తప్పించుకునేందుకు ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని మానసిక నిపుణులు చెబుతున్నారు.

**ఈ లక్షణాలుంటే జాగ్రత్త పడాల్సిందే...:**

**ఆత్మహత్య చేసుకోవాలనుకునే వారు కొన్ని అసాధారణ లక్షణాలు కలిగి ఉంటారు.**

- ఒంటరితనాన్ని కోరుకుంటారు
- సకాలంలో ఆహారం తీసుకోరు
- అతిగా నిద్ర పోతారు
- రాత్రి వేళల్లో నిద్రపోకుండా ఎక్కువగా ఆలోచిస్తూంటారు
- కొన్నిసార్లు అసలు దేనికీ స్పందించరు
- బతికి ఉండటం వృథమని.. - లిచనిపోవాలనుకుంటున్నానని ముందుగానే పరోక్షంగా సంకేతాలిస్తూంటారు
- ఇలాంటి వాటిని ప్రారంభంలోనే కుటుంబ సభ్యులు గుర్తించాలి. వారితో ప్రేమగా మాట్లాడి సమస్య తెలుసుకుని పరిష్కారానికి తోడ్పాటునివ్వాలి
- దీంతో పాటు మానసిక వైద్యుని వద్దకు తీసుకుని వెళ్తే ప్రయోజనం ఉంటుంది

# ఆరోగ్య కేంద్రాల తనిఖీ

● సేవల నాణ్యతపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఉమా గౌరి సమీక్ష



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14):** మేడ్చల్– మల్కాజిగిరి జిల్లాలో ఆరోగ్య సేవల నిర్వహణను పర్యవేక్షించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరి పలు ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. దమ్మాయిగూడ, కీసర ప్రాంతాల్లోని బస్తీ దవాఖానాలు, సబ్ సెంటర్, ఆరోగ్య – వెల్నెస్ సెంటర్‌లలో సేవల నిర్వహణను సమీక్షించి హాజరు రికార్డులు, ఓపీ, ఫార్మసీ రిజిస్టర్లను పరిశీలించారు. రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత గురించి ఫీడ్‌బ్యాక్ తీసుకుని మందుల సరఫరా తగినంతగా ఉందని నిర్ధారించారు. సదుపాయాల పరిశీలన అనంతరం ఏమైనా లోపాలున్నాయా అనే దానిపై స్పష్టత తీసుకున్నారు.

**సందర్శించిన ప్రాంతాలు:**

★ దమ్మాయిగూడ ఓల్డ్ విలేజ్, రాజీవ్ గృహకల్పలోని బస్తీ దవాఖానాలు

★ కీసర లోని ప్రైమరీ స్కూల్ సబ్ సెంటర్ మరియు పల్లె దవాఖాన, ఆరోగ్య – వెల్నెస్ సెంటర్‌పల్లె దవాఖానా కీసరలో నిర్మాణంలో ఉన్న ఆరోగ్య – వెల్నెస్ సెంటర్ పనులను సమీక్షిస్తూ పెండింగ్ పనులైన ఎలక్ట్రికల్ వర్క్స్, బోరువెల్ అవసరాన్ని గుర్తించారు. కేటాయించిన భూభాగంలో అక్రమ ఆక్రమణ జరిగినట్లు గుర్తించి సంబంధిత అధికారులకు నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తాము. ప్రజల ఆరోగ్య భద్రత మా ప్రాధాన్యత. పల్లె దవాఖానా నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం అని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరి తెలిపారు.

# 4 నెలల్లో 2 సార్లు బదిలీలు

**మొదటిపేజీ తరువాయి...** తాజాగా ఓ అధికారి తీరు పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత సంవత్సరం సెప్టెంబర్ 23 నాడు మున్సిపల్‌లో వివిధ సెక్షన్‌లలో విధులు నిర్వహించే కాంట్రాక్టర్, ఔట్‌సోర్సింగ్, మిగితా ఉద్యోగులను ఇతర సెక్షన్‌లకు మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్ బదిలీ చేశారు. గత పాలకవర్గం ఇంకా 4 నెలలు గడువు ఉండగా ఉద్యోగులను బదిలీ చేశారు. బదిలీ చేసిన ఉద్యోగులనే పాలకవర్గం గడువు పూర్తయిన నెల లోపే మరల ముందున్న సెక్షన్‌లలోకి ఉద్యోగులను బదిలీ అయ్యారు. ఇలా కేవలం నాలుగు నెలలలోపే రెండు సార్లు బదిలీలు చేయడంతో పలు అనుమానాలకు బలం చేకూరుతుంది. మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించేందుకే ఉద్యోగులను వివిధ సెక్షన్‌లలోకి మార్చినట్లు ఆరోపణలు వినిపిస్తునానయి. ఒక వేల ఈ బదిలీలు మున్సిపల్ అభివృద్ధికి, ఉద్యోగుల క్రమ శిక్షణ చర్యలకు చేపడితే మరల వారిని ఇంతకు ముందున్న సెక్షన్‌లలోకి ఎందు మార్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు.అంతేకాకుండా గతంలో బదిలీ అయిన ఉద్యోగులను ఒక సెక్షన్‌లో విధులు నిర్వహించే ఉద్యోగులు ఇతర సెక్షన్‌లలోకి వెళ్లకూడదు. వారితో మాట్లాడకూడదు అని ఓ అధికారి హుఖుం జారీ చేసినట్లు సమాచారం.



OFFICE OF THE MUNICIPAL COUNCIL VIKARABAD, VIKARABAD DISTRICT.

Lr. Roc.No. C1 / 1235 / 2024 Date: 20-09-2024

OFFICE ORDER

Sub:- Establishment – Vikarabad Municipality – Internal Transfers & Postings of employees – Allotment of Sections – Order – Issued – Regarding.

Ref:- Instructions of the Municipal Commissioner, Vikarabad Municipality, Dt: 20.09.2024.

****

On administrative grounds the following staff are allotted the seats in view of the internal transfers and postings of employees in this municipality.

1) Sri.B.Laxman, Senior Assistant is posted as UDRI & Revenue Section Clerk and Smt.M.Mukunda, Junior Assistant is posted as clerk in Town Planning Section and hereby directed to takeover and handover the charge and report compliance to this office.
2) Sri.P.Rajashekar, Junior Assistant and Smt.A.Vijayalaxmi, Junior Assistant are posted to Sanitation Section and hereby directed to takeover and handover the charge and report compliance to this office.
3) Sri.N.Venkatiah, Junior Assistant is posted as clerk in Engineering Section and handover charge to Sri. T.Karthik, Senior Accountant and report compliance to this office.
4) Sri.P.Manik Reddy, Junior Assistant is posted as Supervisor of UGD Vehicle No.1 & 2 and hereby directed to takeover and handover the charge and report compliance to this office.
5) Sri.D.Srinivas, Sanitary Jawan is posted as Jawan in Sanitation Section and Sri.Vinod Kumar, (OS) is hereby allotted to Town Planning Section and takeover and handover the charge and report compliance to this office.
6) Sri.Raju, (OS) is hereby allotted duty as Supervisor of Electrician and Sri. B.Yadaiah, Electrician is posted as Jawan in Sanitation Section and takeover and handover the charge and report compliance to this office.
7) Sri.Md.Saleem, (OS) is hereby allotted as Sanitation Section clerk and takeover and handover the charge and report compliance to this office.
8) Sri.K.Raghavendar, System Operator(OS) is hereby allotted to Town Planning Section and Kum.Ch.Vijayalaxmi, System Operator(OS) is hereby allotted to Public Health Section and Sri.K.Ganga Mohan, System Operator(OS) is hereby allotted to Accounts Section and takeover and handover the charge and report compliance to this office.
9) Sri.R.Bharath Kumar, System Assistant(OS) is hereby allotted to Engineering Section and takeover and handover the charge and report compliance to this office.
10) Sri.P.Krishna, Work Inspector(OS) is hereby allotted to Haritha Haram Section and report before Environmental Engineer.
11) Mr.Udaykiran Reddy, Work Inspector(OS) is hereby allotted for water tax bills collection, water bills records keeping and online maintenance, water bill postings updation under the supervision of Engineering Section Assistant Engineer and report compliance to this office.

This order comes in to force immediate effect.

Municipal Commissioner
Vikarabad Municipality

To
All the Individuals,
Copy to the Manager/RO/Accountant/Sanitary Inspector for favour of information.
Copy to the Assistant Engineer/Deputy Executive Engineer for favour of information.
Copy to Municipal Chairperson, Vikarabad Municipality for kind information.
Copy submitted to:-
1. The Additional Collector(LBs), Vikarabad District for favour of kind information.
2. The District Collector, Vikarabad District for favour of kind information.
3. The Regional Director-Cum-Appellate Commissioner, Municipal Administration, Hyderabad for favour of kind information.

**ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులు..**

ఒక సెక్షన్ నుండి ఇతర సెక్షన్‌లలోకి ఉద్యోగులను బదిలీ చేయడంతో కొన్ని రోజులు మున్సిపల్‌లో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆయా శాఖలో పని చేసే ఉద్యోగులను బదిలీ చేయడం సర్వసాధారణం. కాని ఒకే సారి అందరి ఉద్యోగులను బదిలీ చేయడంతో పాటు, ఇతర శాఖలపై ఎలాంటి అవగాహన లేని ఉద్యోగులను ఆ శాఖలకు కేటాయించడంతో పలు సమస్యలకు ధారి తీసింది. కొందరు ఉద్యోగులు అనారోగ్య బారిన కూడా పడ్డారు. అంతేకాకుండా ఇలా ఇష్టానుసారంగా బదిలీలు చేస్తే ఎవ్వరు ఏ సెక్షన్‌లలో పని చేస్తున్నారో పట్టణ ప్రజలకు తెలియక వారి సమస్యలను చెప్పుకోలేకపోయారు. ఉద్యోగులకు కొన్ని రోజులు కొత్త శాఖల ఉండే విధి విధానాలు తెలియక సతమతమయ్యారు. ఉదాహరణకు... ఎలక్ట్రీషియన్ గా విధులు నిర్వహించే వారిని శానిటేషన్ సెక్షన్‌కు, శానిటేషన్ నుండి టిపిఓకు, టిపిఓ నుండి రెవెన్యూకు, రెవెన్యూ నుండి అడ్మినిస్ట్రేషన్‌కు ఇలా ఇష్టానుసారంగా బదిలీలు చేయడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. అయితే వారు ఇప్పుడిప్పుడు ఆ సెక్షన్‌పై అవగాహన పెంచుకునే తరుణంలోనే మరల వారిని ముందున్న సెక్షన్‌లలోకి మార్చడం ఆశ్చర్యకర విషయం.

**మున్సిపల్ చరిత్రలో తొలిసారి..**

ఏ ప్రభుత్వ కార్యాలయాలలోనైనా ఉద్యోగులు బదిలీ కావడం సర్వ సాధారణం. మామూలుగా ఉద్యోగులను బదిలీ చేసేందుకు కొన్ని కారణాలు ఉంటాయి. అవి ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహించడం.. లేదా .. విధుల పట్ల క్రమ శిక్షణ పాటించకపోవడంతో పాటు వివిధ కారణాల వల్ల ఉద్యోగులను బదిలీలు చేస్తుంటారు. వికారాబాద్ మున్సిపల్‌లో ఓ అధికారి మాత్రం ఉద్యోగులందరిని ఒకే సారి బదిలీ చేయడం.. వెను వెంటనే పాలకవర్గం గడువు పూర్తి అయిన నెల లోపే వారిని పాత సెక్షన్‌లలోకి మార్చడం ఆశ్చర్యకర విషయం. ఇలా జరగడం వికారాబాద్ మున్సిపల్ చరిత్రలోనే మొదటి సారి అని పలువురు తెలుపుతున్నారు.

**పాత పద్దతే బాగుంది: మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్**

గతం సెప్టెంబర్ నెలలో మున్సిపల్ ఉద్యోగులను ఇతర సెక్షన్‌లలోకి మార్చడం జరిగింది. వారు కూడా ఇతర సెక్షన్‌లలో విధి విధానాలను, సెక్షన్‌పై అవగాహన పెంచుకోవడం కోసం మార్చడం జరిగింది. అంతేకాకుండా వారిని ఇతర సెక్షన్‌లలోకి మార్చుతే ఇంకా ఉత్సాహంగా విధులు నిర్వర్తిస్తారని ఆశించాం. కాని ఒక సెక్షన్‌లో ఏళ్ల తరబడి పని చేసిన ఉద్యోగి ఇతర సెక్షన్‌లో అంత ఉత్సాహంగా పని చేయడం లేదు. వారికి ఆ సెక్షన్‌లపై అవగాహన లోపంతో కష్టంగా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలుస్తుంది. అందుకే పాత పద్దతే బాగుందని వారిని మరల గతంలో ఉన్న సెక్షన్‌లకు మార్చడం జరిగింది.

# విద్యార్థులను వార్డెన్లు తమ సొంత పిల్లలుగా భావించాలి

**మొదటిపేజీ తరువాయి...**



ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులను సమీకరించి ప్రభుత్వ వసతి గృహాలకు వంట సామాగ్రిని అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ హాస్టల్‌లలో వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయించడానికి నావంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అదిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర బడ్జెట్ లో 7శాతంకు పైగా నిధులను విద్యా శాఖకు కేటాయించిందని అన్నారు. ఈ వంట సామాగ్రితో వసతి గృహాలలో వంటలు మరింత సులభంగా, పరిశుభ్రంగా చేయడానికి ఉపయోగపడుతాయని, విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్ళు, గురుకులాలలో ఎనిమిది లక్షల మంది వసతి పొందుతున్నారన్నారు. పదేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచుతూ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతుంది. ప్రభుత్వ హాస్టళ్ళలో సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారు.మేను ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు సరిగ్గా పెడుతున్నారా లేదా అని పరిశీలించడానికి శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ హాస్టళ్ళను నిరంతరం తనిఖీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారన్నారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థలో పాఠశాలలు, వసతి గృహాలను ఆధునికరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. రాష్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర 104 వసతి గృహాల్లో రూ.25 లక్షలతో వంట సామాగ్రి పంపిణీ చేయడం సంతోషకరం. స్పీకర్ ప్రసాద్ కుమార్, కలెక్టర్ సహకారంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టల్లో పనితీరు మరింత మెరుగుపడేలా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి భోజనం అందించాలనే ఉద్దేశ్యం తో వంట సామగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు పరీక్షల సమయంలో అందరూ బాగా చదివి ఉత్తమ పరీక్ష ఫలితాలను సాధించాలన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో ఉండే ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వసతి గృహాలను తనికి చేయడం జరిగిందని, ముక్యంగా బాలికలకు టైయిలెట్స్ , వాష్ రూమ్స్ ,త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్స్ మౌలిక వసతులు సరిగా లేనందున వాటిపై ద్రుష్టి పెట్టి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మొట్ట మొదటి సరిగా వికారాబాద్ జిల్లా లో ఏర్పాటు చేయడము జరిగిందని అన్నారు.ఎస్స, బిసి, ఎస్టి, మైనార్టీ వసతి గృహాలకు ఇడ్లీ పాత్రలు, గ్రైండర్, కాడాయి, బోగానులు తదితర వంటసామాగ్రిని వర్దేన్లకు పంపిణి చేసారు. ఈ కార్యక్రమమలో అసిస్టెంట్ ట్రిని కలెక్టర్ ఉమా హారతి, అదనాలు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, డి ఆర్ డి ఏ శ్రీనివాస్. ఎస్స సంక్షేమ అధికారి మల్లేశం, ఉపేందర్, కమలాకర్ రెడ్డి, రేణుకా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
15 ఫిబ్రవరి 2025

# ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక చొరవతోనే కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి

▶▶ పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గ వ్యాప్తంగా పేరుకుపోయిన సమస్యలు ▶▶ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కసిరెడ్డి పర్యటనను ప్రజలెందుకు అడ్డుకుంటారు ▶▶ కాంగ్రెస్ ప్రభుత్వానికి, కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రజల్లో లభిస్తున్న అధరణను జీర్ణించుకోలేకనే విపక్ష పార్టీల అసత్య ప్రచారాలు : మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నియోజకవర్గ వ్యాప్తంగా పేరుకుపోయిన ప్రజాసమస్యల పరిష్కారానికి, అన్ని మండలాల సమగ్రాభివృద్ధికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపుతున్నట్లు మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మజోజిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో యేడాది కాలంలోనే కోట్ల రూపాయల నిధులతో రహదారులు, సిసిరోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాలతో పాటు దశాబ్దాల కాలంగా పరిష్కారానికి నోచుకోని వంతెనల నిర్మాణానికి ఎమ్మెల్యే కసిరెడ్డి కృషిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల మాడ్గుల మండల పర్యటనకు విచ్చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవిలను మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అడ్డుకున్నట్లు సామాజిక మాద్యమాలను వేదికకగా చేసుకొని విపక్ష పార్టీల నాయకులు చేస్తున్న ప్రచారాన్ని జోజిరెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడ్గుల మండలంలోని అందుగుల,ఇర్విన్, మాడ్గుల, కొల్కులపల్లి గ్రామాలలో సుమారు 16కోట్ల 10లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యే, ఎంపిలు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతించి తమ తమ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వినతిపత్రాలు అందజేశారే తప్ప అడ్డుకున్నారనేది విపక్ష పార్టీల అసత్యప్రచారమన్నారు. అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పార్టీలతో నిమిత్తం లేకుండ ప్రజలందరికి ఏ సమస్య వచ్చినా అండగా వుండి ఆదుకుంటున్న కసిరెడ్డి పర్యటను ప్రజలెందుకు అడ్డుకుంటారని జోజిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను సమర్ధవంతంగా అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రజాపాలనకు , కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రజల్లో లభిస్తున్న ఆధరణను చూసి జీర్ణించుకోలేకనే విపక్ష పార్టీలు అసత్య ప్రచారాలతో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నట్లు జోజిరెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మాని అభివృద్ధికి సహకరించాలని జోజిరెడ్డి కోరారు.

# దీపికకు చేయూత..!




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): చిన్న వయస్సులో కుటుంబ భారంమోస్తూ జీవన పోరాటం చేస్తున్న యువతికి చేయూతనందించేందుకు విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ ముందుకు వచ్చింది. ఇటీవల తండ్రిని కోల్పోవడంతో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న దీపికకు విష్ణు సహస్త్రనామ పారాయణ కమిటీ అధ్యక్షుడు స్వరాజ్‌బాబు తనవంతుగా సమాయ సహకారాలు అందించాలనుకున్నారు. ఇందులో బాగంగా శుక్రవారం పట్టణంలోని హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన విష్ణుసహస్త్రనామ పారాయణ కమిటీ సమావేశంలో స్వరాజ్‌బాబు నూతన కుట్టుమిషన్‌ను దీపికకు అందించారు. దీపికకు ఈ కుట్టుమిషన్ ఆర్థికపరంగా సహాయంగా నిలుస్తుందని, తమ వంతుగా భవిష్యత్‌లో సహయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు హామీ ఇచ్చారు.

## ప్రతి ముస్లిం అల్లా అడుగు జాడల్లో నడుచుకోవాలి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): ప్రతి ముస్లిం అల్లా అడుగు జాడల్లో నడుస్తు పరుల హితాన్ని కోరుకోవాలని మౌలానా అబ్దుల్ వహిద్, లతీఫ్ లు సూచించారు.గురువారం రాత్రి పట్టణంలో జామ మస్జీద్, మహ్మదియా మస్జీద్, మస్జీద్ హమాదే హిలాల్ లో ముస్లిం లు షబ్ ఎ బరాత్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాత్రి ముస్లిం లు ప్రత్యేక ప్రార్థనలు, మౌలానా లు బయన్ నిర్వహించారు. అనంతరం జాగరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ ప్రతి ముస్లిం అల్లా సూచించిన మార్గం లో ఆయన అడుగు జాడల్లో పయనించాలన్నారు. అల్లా చూపిన మార్గంలో ముందుకు సాగుతు పవిత్ర త్యాగం నీతి నిజాయితీ లకు మారుపేరు గా ముస్లిం మైనారిటీ లు ఎదగాలని వారు పేర్కొన్నారు. ముస్లిం ప్రవిత్ర గ్రంథంలో ఖురాన్ పొందుపరిచిన అంశాలు ఖురాన్ విశిష్టత ముస్లిం అలవార్చుకోవాల్సిన పద్ధతులు తదితర విషయాలపై ముస్లింలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించాలని వారు సూచించారు. నాతే షరీఫ్ వినిపించిన చిన్నారులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం ఆయా మస్జీద్ లలో నిర్వహించిన దువా జాగరణ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కేసీఆర్ పుట్టిరోజున మూడు మొక్కలు నాటండి

★మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 14): మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 17 న ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కందుకూరు మండలం పర్యటనలో భాగంగా సబితారెడ్డి మాట్లాడుతూ...కేసీఆర్ హయంలో హరితహారంతో పల్లెలు, పట్టణాలు పచ్చని హరివిల్లుగా మారాయని నాటి మొక్కలు నేటు వృక్షాలు మారి ప్రకృతి సంపదగా రూపుదిద్దుకుందన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవడమే కేసీఆర్ పుట్టిన రోజుకు ఇచ్చే బహుమతి అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జయేందర్ ముదిరాజ్, డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, నాయకులు లక్ష్మీనర్సింహరెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, మేఘనాథ్‌రెడ్డి, కాకి రాములు, పరంజ్యోతి, భూపాల్‌రెడ్డి, సురేష్, నరేందర్ గౌడ్, గణేష్, సామయ్యా, లక్ష్మయ్య యాదవ్, సామేల్ రాజ్, సాంబ శివ, చంద్రశేఖర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, కొండల్‌రెడ్డి, లిక్కి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాన్సర్ వ్యాధిగ్రస్తులను పరామర్శించిన కల్వకుంట్ల కవిత



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( పిబ్రవరి 14): కాన్సర్ వ్యాధి గ్రస్తులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామ ర్శించారు. మహేశ్వరం నియో జకవర్గంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 11 వ డివిజన్ పరిధిలోని ప్రశాంతి హిల్స్‌లో నివసిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు మిర్యాల పావని కాన్యర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని కవిత శుక్రవారం పావని నివాసానికి చేరుకుని ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. మనోధైర్యాన్ని కోల్పోవద్దని వారి కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పారు. ఆమె వెంట మీర్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మాజీ డీప్యూటీ మేయర్ తీగ విక్రమ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జమాల్‌పూర్ సునితబాల్‌రాజ్, స్థానిక మాజీ కర్పోరేటర్ ధనలోరాజ్‌కుమార్, బిఆర్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నీటికటకట

నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరిన బీఆర్ఎస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నీటి సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయని సమస్యకు పరిష్కారం చూపాలని కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి వీ.రాముడు యాదవ్‌లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం చంద్రావు, మాధవి నగర్, పీజీ కాలనీ, ఇతర కాలనీల మహిళలతో కలిసి జలమండలి అధికారులకు నీటి సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్‌పరిధిలోని మాధవినగర్ కాలనీ, పీజీ కాలనీ, ఇతర కాలనీవాసులకు నీటి సమస్య తీవ్రమైందన్నారు. నీటి దాహార్తిని తీర్చాలని, నీటి ఎద్దడి తలెత్తకుండా పరిష్కారం చూపాలని, వేసవి కాలం రాకముందే నీటి సమస్య ఏర్పడటం, వారానికి ఒకసారి కూడా వచ్చే పరిస్థితి కనబడటం లేదన్నారు. ఉన్న బోర్లు అప్పుడే ఎండిపోయాయని, వాటర్ ట్యాంకర్లు కొని పోయించుకునే పరిస్థితి సామాన్య, మధ్య తరగతి ప్రజలకు లేదన్నారు. రోజు విడిచి రోజు తప్పకుండా నీటిని ఇవ్వాలన్నారు. ప్రజలకు నీళ్ల సమస్య తలెత్తకుండా రోజు విడిచి రోజు క్రమం తప్పకుండా నీళ్లు రెగ్యులర్‌గా ఇవ్వాలన్నారు. గతంలో కేసీఆర్ మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చిందని గుర్తు చేశారు. నాలుగు ఐదు సంవత్సరాల నుంచి లేని సమస్య మళ్లీ మొదలైందని, వారం పది రోజులకు ఒక సారి నల్ల నీళ్లు వస్తున్నాయని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఫిబ్రవరిలోనే నీటి కష్టాలు మొదలయ్యాయని, నగర జనాభాకు అనుగుణంగా ప్రణాళిక లేకపోవడంతో ఈ సమస్య ఏర్పడుతుందన్నారు. వేసవి ప్రారంభంలోనే నీటి కటకట మొదలైతే మునుముందు పరిస్థితి ఎలా ఉంటుందని ఆందోళన చెందారు. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో తమ పరిస్థితి ఏంటని అధికారులు ప్రశ్నించి వాటర్ సమస్య లేకుండా నీటిని సక్రమంగా విడుదల చేయాలన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 14)ః చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌ను శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో దళితమోర్చా మండల అధ్యక్షులు ఆశోక్, నాయకులు బాల్‌రెడ్డి, త్రినేత్ర, చంద్రశేఖర్‌రెడ్డి, భార్గవ్, ప్రకాశ్, జగదీశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాచులూరు పశువైద్య కేంద్రంను అకస్మిక తనిఖీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( పిబ్రవరి 14): కందుకూరు మండలం రాచులూరు పశువైద్య కేంద్రంను శుక్రవారం జిల్లా పశువైద్యాధికారి డాక్టర్.విజయ్ కుమార్ అకస్మికి త నిఖీ చేపట్టారు. ఈసందర్భంగా కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. దీంతో పాటు మాధాపూర్ లో మైత్రి సెంటర్‌ను ప్రారంభించారు.సెంటర్‌లో శివకుమార్ టెక్నిషియన్ అందుబాటులో ఉంటారని రైతులు సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లింగ నిర్ధారిత వీర్యంతో కృతిమగర్భాధారణతో ఆడదూడలను పుట్టె సెమన్‌ను వాడుకోవాలని డాక్టర్ తెలిపారు.డాక్టర్. షాహిన్‌షేక్, ఏ.రమేష్, శివకుమార్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

డీఆర్‌డీఏ అధికారి శ్రీలత




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 14): పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని డీఆర్‌డీఏ అధికారి శ్రీలత అన్నారు. పుడ్ న్యూట్రీషన్ హెల్త్ వాష్ పై శుక్రవారం మండలంలోని ఐదు మండలాల సెర్ప్ ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు. డీఆర్‌డీఏ ఆరోగ్య విభాగం నుండి పౌష్టికమైన ఆహారంపై అవగాహన కల్పించారు. న్యూట్రీషన్‌లో ఎటువంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను స్వయం సహాయక సంఘాలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం నర్సింహ, యాదయ్య, బాల్‌రాజ్, పాల్గొన్నారు.

# మీకు నేనున్నా అధైర్య పడకండి

● తోటకూర వజ్రేష్ యాదవ్ ● పేదలైన మీకు డబుల్ ఇండ్ల సమస్యపై ప్రతి ఒక్కరికి న్యాయచేసే బాధ్యత నాదీ ● చిర్యాల గ్రామంలో నాలుగేండ్లుగా బక్కని కుమార్ ఆధ్వర్యంలో పోరాడుతున్నారు నేను గమనిస్తూనే ఉన్న.. ● పట్టాలు ఇప్పిస్తానని లబ్దిదారులకు హామీ





కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): చిర్యాల్ గ్రామం డబుల్ ఇండ్ల విషయంలో పేదలైన మీరెవ్వరు అధైర్య పడనికివద్దని మీకు నేనున్నా అంటూ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ బరోసానిచ్చారు. డబుల్ ఇండ్ల ఎంపికలో గత ప్రభుత్వ అత్యుత్సహంతో అసలైన పేదలకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. శుక్రవారం చిర్యాల్ డబుల్ బెడ్ రూం బాధితులు మండల కాంగ్రెస్ యువ నాయకులు బక్కని కుమార్ అద్వర్యంలో తోటకూర వజ్రేష్ యాదవ్ ను ఆయన నివాసంలో కలిశారు. చిర్యాల గ్రామంలో గతప్రభుత్వం 40 ఇండ్లు నిర్మించిందని కానీ అసలైన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వలేదని గుర్తుచేశారు. నిరుపేదలమైన మాకు గ్రామ రాజకీయాల పుణ్యమాని డబుల్ ఇండ్ల డ్రాలో అన్యాయం జరిగిందని అన్నారు. మా స్థితిగతులను పూర్తిస్థాయిలో విచారణ చేసి మాకు న్యాయంచేయమని 21కుటుంబాలకు చెందిన మేము కాంగ్రెస్ యువ నాయకులు బక్కని కుమార్ ఆధ్వర్యంలో 4యేండ్లుగా పోరాటం చేస్తున్నామని వివరిస్తుండగా స్పందించిన తోటకూర వజ్రేష్ యాదవ్ మీ పోరాటం తాను ముందునుండి గమనిస్తూనే ఉన్నానని మీరు అధైర్య పడవద్దన్నారు.

**అపోహలు వద్దు :**

40 మందిలో 27 పట్టాలు ఇచ్చి 13 మందికి పట్టాలు ఇవ్వలేదని బాధపడకండి విచారణలో టెక్నికల్ అంశాల జాప్యం జరిగింది. నిరుపేదలైన మీఅందరికి న్యాయం చేసేందుకు మేడ్చల్ కలెక్టర్ తో చర్చించి త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తానని వజ్రేష్ యాదవ్ హామీ ఇచ్చారు.

**రుణపడి ఉంటాం :**

ఈసందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఏ న్యాయం చేసినా రుణపడి ఉంటామని బాధితులు కన్నీటి పర్యంతమైయ్యారు.

**మన పోరాటం స్వచ్ఛమైంది పట్టాలు వస్తాయి : బక్కని కుమార్**

డబుల్ బెడ్ రూమ్ ఎంపికలో గత ప్రభుత్వంలో అసలైన లబ్ధిదారుల కు కేటాయించకుండా రాజకీయం చేశారని మన పోరాటం న్యాయమైందని కాంగ్రెస్ యువ నాయకులు బక్కని కుమార్ అన్నారు. వ్యక్తిగతంగా ఎవరెవరు ఎన్ని రకాలుగా రాజకీయంగా మాట్లాడినా కాలమే వారికి సరియైన సమయంలో సమాధానం ఇస్తుందని ఈసారి విజయం పేదలమైన మన పక్షానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయురాలికి అండగా పిఆర్టియుఎస్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): బషీరాబాద్ మండల శాఖ పిఆర్టి యుఎస్ ఆధ్వర్యంలో జిల్లా గౌరవాధ్యక్షులు దర్మీది వెంకట్రామ్ రెడ్డి, నేతృత్వంలో మండల పరిషత్ ప్రదమిక పాఠశాల ఎక్మయి (హరిజనవాడ)ను ఈ రోజు భోజన విరామ సమయంలో సందర్శించి ప్రధానోపా ధ్యాయురాలు సుప్రియకు మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిల ద్వారా చేపట్టిన మౌలిక సదుపాయాలైన త్రాగు నీటి వసతి, మరుగుదొడ్ల ఏర్పాటు, మైనరు రిపేర్లు, తరగతి గదుల విద్యుదీకరణ లాంటి పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తే కాంట్రాక్టర్లు మాత్రం ఇంకనూ పనులు అసంపూర్తిగా మిగిల్చి ఆ ద్వారా ఓః చేయించుకొని డబ్బులు ఇవ్వాలని బలవంతం చేయగా నిరాకరించిన ప్రధానోపాధ్యాయురాలిని రకరకాల వ్యక్తులతో దుర్భాషలాడిస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న పిఆర్టియుఎస్ సంఘబాద్యులు అక్కడికి వెళ్ళి పరిస్థితిని తెలుసుకొని అండగా ఉంటామని హామి ఇచ్చారు. విధి నిర్వహణలో వున్న ఉపాధ్యాయురాలిపై దూషణలతో భయపెడితే చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయని, బడుగు బలహీన నిరుపేద సరస్వతి నిలయాలైన పాఠశాలల్లో రాజకీయలు చేయరాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుఎస్ బషీరాబాద్ మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవిందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రవికాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ గేడ్, విజయ్ కుమార్, సంఘ బాధ్యులు శ్రీనివాస్ గౌడ్, ,ముస్తఫా, గోవర్ధన్ గౌడ్ భీమప్ప, ఎల్లప్ప ,శ్రీనివాస్ సదాశివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు అండగ ఉంటాం...

● వీరప్ప మృతి చెందడం భాదకరం ● కుటుంబ సభ్యులకు డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి ఆర్థిక సహయం



పెద్దేముల్ మండల తట్టెపల్లిలో రైతు వీరప్ప మృతి చెందడంతో పరమార్శిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి

పెద్దేముల్, మేజర్న్యూస్(పిబ్రవరి 14): పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్న ప్రతి రైతుకు అండగా ఉంటానని డీసీసీబీ మాజీ చైర్మన్, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామంలో సంఘంలో లోనింగ్ సభ్యుడు చిట్టపల్లి వీరప్ప అనారోగ్యంతో మృతి చెందడంతో చైర్మన్ లక్ష్మారెడ్డి, సీఈఓ రాజమౌళి, తట్టెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డైరక్టర్ ఉప్పరి మల్లెశం, హన్మంతు , మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మన్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు నర్సిములుతో పాటు పలువురు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమార్శించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి వీరప్ప అంత్యక్రియులకు రూ.5 వేలు నగదును కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతు తట్టెపల్లి సంఘ పరిదిలో ఉన్న రైతులు మృతి చెందితో తన సోంత డబ్బులతో వారికి ఆర్థిక సహాయం అంద చేయడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండదండలతో పాటు అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. వీరప్ప కుటుంబానికి ప్రభుత్వం తరపున ఏ మైన ఆర్థిక సహాయం అందచేస్తే తప్పకుండా అందేల కృషి చేస్తాన్నారు.



## అవార్డు ఫర్ ఉమెన్ ఆన్ ఎక్సలెన్సీ
# అవార్డు అందుకున్న అనన్య



అవార్డును అందుకుంటున్న అనన్య

వికారాబాద్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 14): బంజారాహిల్స్ తాజ్ దక్కన్లో జరిగిన అవార్డు ఫర్ ఉమెన్ ఆన్ ఎక్సలెన్సీ కార్యక్రమంలో భారత్ కెఆన్మోల్ అవార్డును స్పీకర్ ప్రసాద్ కుమార్ కూతురు గ్యాక్ ట్రస్ట్ చైర్మన్ గడ్డం అనన్య అందుకున్నారు. న్యూస్ యు లైక్ మ్యాగజైన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, నేషనల్ కమీషనర్ ఫర్ ఉమెన్ మెంబర్ కుష్బు సుందర్, ప్రముఖ కూచిపూడి నర్తకి, పద్మశ్రీ డా. జి పద్మజారెడ్డి తదితరులు ఉన్నారు.

# అల్లాపూర్లో సిసి రోడ్ పనులు ప్రారంభం



ధారూర్, మేజర్ న్యూస్ (పిబ్రవరి 14):
మండల పరిదిలోని అల్లాపూర్ గ్రామంలో 5 లక్షల ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులను బిజెపి పార్టీ నాయకులు ప్రారంభించారు. మండలానికి అధిక నిధులు భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి సహకారంతో జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవ రెడ్డి, జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు మండల అధ్యక్షులు రాజునాయక్ అన్నకి గ్రామ బిజెపి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ మాజీ సర్పంచ్ యాదగిరి బిజెపి యువ నాయకుడు శివానంద్, బూత్ అధ్యక్షుడు రాజు పంచాయితీ కార్యదర్శి నరేందర్, సర్దార్, యాదప్ప ,బాలప్ప, నర్సిములు, ఆంజనేయులు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద పటేల్ను కలిసిన వికారాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్



శుభప్రద్పటేల్కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 14): మాజీ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద పటేల్ను వికారాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభప్రద పటేల్ మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. వికారాబాద్ మండలంకు ఎన్నికైన ఇద్దరు కలిసి మండలంలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు వికారాబాద్ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ జెండా ఎగరవేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయక పాలన గాలికి వదిలి రైతులను ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ నీ నిలదీసి వికారాబాద్ మండలంలో పార్టీకి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

# చేవెళ్ల కొనగట్టు శివాలయంలో బ్రహ్మోత్సవాలు

- ఈనెల 16,17,18తేదిల్లో పూజలు
- ఆలయ ధర్మకర్త, చైర్మెన్ సున్నపు వసంతం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 14): ఈనెల 16వ తేదీ ఆదివారం నుండి 18వ తేది మంగళవారం వరకు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మెన్, ధర్మకర్త సున్నపు వసంతం తెలిపారు. 16వ తేది ఆదివారం నాడు గణపతి పూజ, హోమం, అఖండ దీపారాధన, ధ్వజరోహనం, శివుడికి రుద్రాభిషేకం, భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చన, మంగళహారతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నదాన, తీర్థ ప్రసాదాలు, అలాగే రాత్రి వివిధ గ్రామాల భజన మండలి భక్తులచే భజన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు. రెండవ రోజు 17న సోమవారం నాడు పునఃపూజ, రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, అమ్మవారికి సహస్ర పుష్పార్చన, రుద్రహోమం, పూర్ణహుతి, మంగళహారతి, అన్నదానం, తీర్థప్రసాదాలు, రాత్రి భజన కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మూడవ రోజు మంగళవారం పునఃపూజ, స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు, అన్నదానం కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. అదే రాత్రి భజన మండలి వారిచే ప్రత్యేక భజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి వార్షికోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి,అమ్మవార్ల ఆశీస్సులకు పాత్రులు కాగాలరని కొనగట్టు శివాలలయం ఆలయ చైర్మెన్, ధర్మకర్త సున్నపు వసంతం కోరారు.





### కొనగట్టు శివాలయం ఆలయ చరిత్ర

సృష్టి, స్థితి, లయ కారకుడు శివుడు. శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానం, శ్రీకొనగట్టు క్షేత్రం మన చేవెళ్లలో చాలా పురాతనమైనది. పూర్వం ఈ స్థలంలో మునులు తపస్సు చేస్తుండేవారని ప్రతీతి. ఒకా నొకనాడు శివభక్తుడైన సున్నపు వెంకటయ్యకు పరమశివుడు కలలో వచ్చి చేవెళ్ల పట్టణానికి ఈశాన్యదిశలో ఉన్న కొనగట్టుపై నంది పాదాలు ఉన్నాయని, రెండు నంది పాదాలు కొనగట్టు క్షేత్రంపై ఉండగా మిగతా రెండు పాదాలు శ్రీశైల పర్వతంపై ఉన్నాయని చెప్పాడట. నంది పాదాలు ఉన్న రాతిబండపై(పీఠంపై) శివలింగాన్ని ప్రతిష్ట చేయమని సెలవిచ్చాడట. శ్రీశైల క్షేత్రానికి ఎంత విశిష్టత ఉందో ఈ కొనగట్టు క్షేత్రానికి అంతే విశిష్టత ఉందని చెప్పాడట.

దీంతో ఆ శివభక్తుడు ప్రొద్దునే లేచి స్నానం ఆచరించి కొనగట్టుపై నంది పాదాలు వెదకటం ప్రారంభించాడట. నంది పాదాలు వెతుకటంతో పెద్ద రాతిబండ నాలుగుమూలలు సమానంగా ఉన్న పీఠంపై నందిపాదాలు దర్శనమిచ్చాయట. దీంతో శివభక్తుడు తన స్నేహితులకు, గ్రామస్తులకు జరిగిన విషయమంత చెప్పాడట. అందరూ కలిసి మళ్లి కొనగట్టు క్షేత్రానికి వెళ్లి అక్కడ జెండా పాతి శివలింగంను ప్రతిష్టంచమని శివభక్తునికి చెప్పడంతో అందరి సహాయ సహకారాలతో ఆ పరమశివుడి విగ్రహాన్ని ప్రతిష్టింపచేశారని చరిత్ర చెప్పుతుంది. ఆనాటి నుండి నేటి వరకు శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి కోరిమొక్కిన భక్తులకు కొంగుబంగారమై కోర్కెలను తీర్చుతున్నాడని భక్తుల నమ్మకం.

**ఆహ్లాదకర వాతావరణంలో కొండపైన కొనగట్టు శివాలయం....**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కొనగట్టు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయం మండల కేంద్రానికి అత్యంత సమీపంలో ఉంది. ఇక్కడ స్వామి అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులు ఎల్లప్పుడు విశ్వసిస్తారు. కొనగట్టు ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో ఆలయ కమిటీ వారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పచ్చని చెట్లతో చల్లని గాలి మంచి వాతావరణం నెలకొంది. ప్రతి సంవత్సరం కూడా పలు కొత్త నిర్మాణ కార్యక్రమాలు చేపట్టి అలాగే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కమిటీ విశేష కృషి చేస్తోంది. నూతనంగా గోశాలను కూడా ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధి మరింత భక్తుల సౌకర్యార్థం జరుగుతుందని ఆలయ ధర్మకర్త, చైర్మెన్ సున్నపు వసంత పేర్కొన్నారు.

# బీజేఎంసీలో విపరీతంగా పెరిగిన దోమలు..!

## సాయంత్రం ఆరు గంటలయ్యిందంటే చాలు భారీ సంఖ్యలో విజృంభిస్తున్న దోమలు

- అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు
- ఫాగింగ్, దోమల నియంత్రణ చర్యలను ముమ్మరం చేయాలి
- –గండిపేట మండల యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భోగాల శ్రీకాంత్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో దోమల విజృంభన వికృతరూపం దాల్చింది. కార్పోరేషన్‌లో సాయంత్రం 6 గంటలు అయ్యిందంటే చాలు దోమలు బస్తీలపై దాడులకు దిగుతున్నాయి. ఒక్క సారిగా కుప్పలు తెప్పలుగా దోమలు విజృంభిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటి భారీ నుంచి ప్రజలు తప్పించుకోవడానికి పడే కష్టాలు అన్ని ఇన్ని కావు. మూసీ పరివాహక ప్రాంతం కాబట్టి దోమలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందనుకుంటే ప్రతి సంవత్సరం దోమలు ఇలానే రావాలి కానీ ఈ యేడాది మాత్రమే దోమలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రజలు అంటున్నారు. ఎండలు ప్రారంభమవుతున్నాయని అనుకుంటే ప్రతి సంవత్సరం ఎండలు ఇలానే ఉంటాయని స్థానికులు తెలుపుతున్నారు. దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు కార్పోరేషన్ అధికారులు కృషి చేయాలని ప్రజలు తెలుపుతున్నారు. దోమల నుంచి ఉపశమనం పొందడానికి విషపూరితమైన కాయిల్, ఆగర్‌బత్తిలను దోమల నివారణ కోసం వాడుతున్నారు. చిన్నారులు, వృద్దులు, శ్వాసకోస వ్యాధుల భారీన పడే అవకాశం ఉందని వైద్యులు తెలుపుతున్నారు. ఇలా అనారోగ్యాల పాలవుతున్నామని తెలిసి కూడా ఏమీ చేయలేని పరిస్థితిలో ప్రజలు వాటి నివారణకు విషపూరితమైన ఆగర్‌బత్తిలను వాడాల్సి వస్తుంది. కార్పోరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూడా దోమలు పెరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్పోరేషన్‌లో దోమలు తీవ్ర స్థాయిలో విజృంభిస్తున్నప్పటికీ వాటి నివారణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. దోమల నివారణకు కనీస చర్యలు తీసుకోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమయాల్లో ఫాగింగ్ పరికరాలను పెంచి వీధుల్లో విస్తృత స్థాయిలో ఫాగింగ్ చేస్తే కొద్దిగా ఉపశమనం ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

### దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

– గండిపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భోగాల శ్రీకాంత్



కార్పోరేషన్ పరిధిలో ఈ ఏడాది దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో అడుగు తీసి బయట పెట్టాలంటే భయమేస్తుంది. సాయంత్రం ఆరు గంటల ప్రారంభమయ్యే దోమల తాకిడి తెల్లవార్లు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అధికారులు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకుంటే దోమలను ఎంతో కొంత అదుపు చేయవచ్చు. లేదంటే ప్రజలు విషజ్వరాల భారీన పడి ప్రాణాలు పోగొట్టుకునే అవకాశాలు లేకపోలేదన్నారు.

# తండ్రి అదృశ్యంపై కొడుకు ఫిర్యాదు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14):తండ్రి అదృశ్యంపై కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం, రావిరాల గ్రామం, దేవేంద్ర నగర్ కాలనీకి చెందిన చెల్ల సురేష్, అతని భార్య రోజువారి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అతని తండ్రి చెల్ల కృష్ణ(56) ఇంట్లోనే ఉంటున్నాడు. అయితే ఈనెల 6న ఉదయం 8:30 గంటలకు చెల్ల సురేష్, అతని భార్య పనికి వెళ్లి, సాయంత్రం 6:30 గంటలకు ఇంటికి తిరిగివచ్చారు. ఆ సమయంలో అతని తండ్రి చెల్ల కృష్ణ ఇంట్లో కనిపించలేదు. అతని తండ్రి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో సురేష్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా అతని తండ్రి కొన్నిసార్లు సమాచారం లేకుండా, ఇంటి నుండి వెళ్లిపోయి రెండు, మూడు రోజుల తర్వాత తిరిగి ఇంటికి వచ్చేవాడని పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

–సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 14): గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్లలోని సర్వే నెం.75లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, గుడిసెలు వేసుకుని రెండేళ్లుగా పోరాటం చేస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి న్యాయం చేయాలన్నారు. పేదల పక్షాన సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, జిల్లా కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు అంజయ్య, చేవెళ్ల సహాయ కార్యదర్శి మక్బుల్, ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, నాయకులు జంగయ్య, లలితమ్మ, శివ, బాబురావు, సుగుణమ్మ, రామాదేవి, పెంటయ్య, శ్రీకాంత్, యాదగిరి తదితరులు ఉన్నారు.

# యాదవుల జనాభా గణాంకాలు ప్రకటించాలి

యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): రాష్ట్రంలో 50 లక్షల జనాభా ఉన్న యాదవులను తెలంగాణ ప్రభుత్వం కావాలనే తక్కువ సంఖ్యలో చూపేలా ప్రయత్నించిందని యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తెలంగాణ లోని యాదవ కులాలకు చెందిన వారి జనాబా సంఖ్యను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అగ్రకులాల జనాభా తక్కువ ఉన్న రాష్ట్ర ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనని అన్నారు. పాలకులు అగ్రకులాలకు చెందిన వారు కావడంలోనే యాదవులను అనగదొక్కాలనే కుట్ర చేస్తుందన్నారు. జనాబా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసిల సంఖ్యను తక్కువగా చూపించి వారి రాజకీయ హక్కును కాలరాసే విదంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజన్ యాదవ్, నాయకులు తిరుమలేశ్ యాదవ్, చెన్నకేశవులు యాదవ్, నర్సింగ్ యాదవ్, సాయికుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# శెట్టిపల్లిలో జోరుగా ఫిల్టర్ ఇసుక తయారీ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): ఆమనగల్లు మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో జోరుగా ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. కొందరు వ్యక్తులు ఫిల్టర్ ను ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో అక్రమంగా మట్టిని తరలించి నీటితో కడిగి యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం అక్రమ ఇసుక తయారీ, రవాణాపై నిషేధం విధించిన వాటిని పట్టించుకోకుండా అక్రమార్కులు యదేచ్ఛగా తయారీకి పాల్పడుతు వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఫిల్టర్ ఇసుక వినియోగించి ఇండ్ల నిర్మాణం చేపడితే కొన్ని నెలల్లోనే ఇండ్లకు పగుళ్లు వచ్చి నష్టం వాటిల్లు తుందని వారు వివరించారు. రాత్రివేళలో ఎలాంటి అనుమతులు లేకుండా పంట పొలాలలో మట్టి తరలించడం తో పొలాలు గుంతలుగా మారి సేద్యానికి ఇబ్బందిగా మారుతుందని వారు చెప్పారు. ఈ విషయంపై అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సెంట్రింగ్ కార్మికుల నిరసన ర్యాలీ

● భవన నిర్మాణ సెంట్రింగ్ సంఘం వికారాబాద్ అధ్యక్షులు గుర్రాల నాగరాజు




నిరసన తెలుపుతున్న సెంట్రింగ్ కార్మికులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14)ః భవనాలు నిర్మాణంలో సెంట్రింగ్ పనులు ఏంతో కీలకమని,కానీ నేడు భవన సెంట్రింగ్ కార్మికుల జీవితాలు దుర్భారంగా మారుతున్నాయని భవన నిర్మాణ సెంట్రింగ్ సంఘం వికారాబాద్ అధ్యక్షులు గుర్రాల నాగరాజు అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంత పద్మానాభ ఆలయ గేట్ నుంచి భవన నిర్మాణ కార్మికుల భవనం వరకు సెంట్రింగ్ కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. భవన నిర్మాణ సెంట్రింగ్ సంఘం వికారాబాద్ అధ్యక్షులు గుర్రాల నాగరాజు మాట్లాడుతూ....వికారాబాద్‌లో పనులు చేసే సెంట్రింగ్ వర్కర్స్ కు ఇంటి యాజమాన్యం ఫీట్ కు రూ.110 చెల్లించడం జరుగుతుందని, కానీ పెరిగిన ధరలకు అది ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. అందుకే నూతనంగా నిర్మించే భవనాల యాజమాన్యం ఫీట్ కు రూ. 130 చెల్లించి కార్మికులకు అండగా ఉండాలన్నారు. సెంట్రింగ్ కు వాడే సమాగ్రీ ధరలు,కూలీలకు కూలీ కుడా పెరగడంతో ధరలు పెంచాలని తాము సంఘం అనుకుందని వివరించారు. అందుకే 14 నుండి 17 వరకు సెంట్రింగ్ పనులు స్వచ్ఛందంగా బంద్ చేశామని చెప్పారు. సెంట్రింగ్ కార్మికులు అందరూ సమిష్టిగా ఉండి ఒకే ధరకు పనులు చేయాలని అనుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ ఉపాధ్యక్షులు ఉషయ్య, సెక్రటరీ లక్ష్మయ్య,జనరల్ సెక్రటరీ దేవయ్య, ట్రేజరరీ రేహమత్ ఆలీ, సభ్యులు యూసుఫ్, ఖలీద్,తయ్యర్, పద్మారావు తదితరులు ఉన్నారు.

# డైమండ్ ఫుడ్ కోర్ట్.. జనరల్ ఫ్యాన్సీ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే...!



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య.

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః నవాబ్ పేట్ మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన డైమండ్ ఫుడ్ కోర్ట్,జనరల్ అండ్ ఫాన్సీ స్టోర్లను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా హోటల్ నిర్వహిస్తే వ్యాపారంలో రాణించవచ్చని చెప్పారు. అవకాశాలను సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన ముందుగా డైమండ్ ఫుడ్ కోర్ట్,యాజమాని మాధారం విట్టల్,కిష్టయ్య,జనరల్ అండ్ ఫాన్సీ స్టోర్ యజమాని ఊరడి మధు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రాథోడ్ గీత సింగ్, ఏఎంసి డైరెక్టర్స్ నర్సింహా రెడ్డి,ఖధీర్,రాజశేఖర్,నాయకులు మేడిపల్లి వెంకటయ్య, సామ వెంకట్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, శాంతకుమార్, అంజయ్య, సిద్ధారెడ్డి,వ ఎల్లేశం,జనర్దన్ తదితరులు పాల్గొన్నారు.

# 108 -102 అమ్మవడి సేవల పనితీరుపై నూతన డి.ఏం-ఏచ్.ఓ సమీక్ష

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఏ౦జర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః మేడ్చల్ జిల్లా నూతన డి.ఏం- హెచ్. ఓ. డా.ఉమ గౌరీ మేడ్చల్ జిల్లాలోని 108 అంబులెన్స్ -102 అమ్మఒడి సేవలపై సమీక్ష నిర్వహించారు. మేడ్చల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్, జాన్ షాహిద్, జిల్లా సమన్వయ కర్త, విజేందర్ లతో 108 అంబులెన్స్ సేవల గురించి మరియు 102 అమ్మవడి సేవల యొక్క పనితీరుపై అరా తీశారు. జిల్లాలో ప్రజలకు అందుతున్న ఆత్యవసర సేవలు, మరియు నెల వారి లబ్ది దారుల సంఖ్య ను పరిశీలించారు. అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా అంబులెన్స్ వాహనాలను 24ి7 నిరంతరం అందుబాటులో ఉండాలని అలాగే, ప్రెగ్నెన్సీ మహిళలకు హెల్త్ చెకప్ కోసం 102 అమ్మ ఒడి వాహనాలలొ ప్రెగ్నెన్సీ మహిళలను ఇంటి దగ్గర నుండి హాస్పిటల్ కు తరలించి, హాస్పిటల్ లో పరీక్షలూ



అయిన తరువాత మళ్ళీ తిరిగి ఇంటి వద్దకు సురక్షితంగా చ ా ్ ల ని సూచించారు. జిల్లా 108-102 ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ జిల్లాల్లో అందుతున్న సేవలపై పూర్తి లిఖిత పూర్వక వివరణ ఇస్తూ, ప్రజలకూ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నామని వాటి పనితీరు గురించి డి.ఏం-హెచ్.ఓకు వివరించారు.

## అంత్రక్రియలకు రూ. 16 వేలు ఆర్థిక సహాయం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14)ః పదవ తరగతి బాల్యమిత్రుడు దోమ మండల పరిధిలో ని ఎంకేపల్లి గ్రామం వాస్తవ్యులు బాస్ పల్లి చంద్రయ్య తండ్రి అనంతయ్య అతనికి ఇద్దరు అమ్మాయిలు ఒక కుమారుడు ఉన్నారు. గురువారం నాడు మధ్యాహ్నం మూడు గంటలకు అకస్మాత్తుగా మరణించడం జరిగింది. అతను మరణించాడు అనే సమాచారం తెలియగానే బాల్యమిత్రులు ఎంతో శోక సముద్రంలో మునిగారు. 16 తారీకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అంతలోనే అతను మన మధ్యలో లేకపోవడం అందరిని కలచివేసింది అన్ని బాల్య మిత్రులు అందరూ కలిసి అతని అంతక్రియలకు 16 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పదవ తరగతి మిత్రులు అందరూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరి రాంరెడ్డి,సభావాత్ బాబ్య, దప్పు శ్రీనివాస్, కిన్నెర బాల్రాజ్, కుమ్మరి ఈశ్వరయ్య, మూడవత్ దేవ్ సింగ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితోనే

# గ్రామాల అభివృద్ధి సాధ్యం

●యాలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్




సిసి రోడ్డు ప్రారంభిస్తున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః

మండలం పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డితోనే సాధ్యమని యాలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం అగ్గనూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ రూ 5 లక్షలతో నిధులతో చేపడుతు న్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం ముదిరాజ్ మాట్లాడుతూ... యాలాల మండలంపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అందుకు అనుగుణంగా ఉపాధి హామీ విధుల ద్వారా ప్రతి గ్రామానికి అత్యధిక నిధులు కేటాయించి సీసీ రోడ్డు పనులకు తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్, మరికల్, కొత్తపల్లి,చౌడా పూర్ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సాక్షి దినపత్రిక ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల ఎంఈఓ రామచందర్ చేతుల మీదగా స్టడీ మెటీరియాల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సిఆర్‌పి విజయ్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సేవాలాల్ మరియమ్మ దేవత విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా మంటపారాధన



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో నాభిశిల,ధ్వజస్తంభ,శ్రీశ్రీ సంత్ సేవాలాల్, మరియమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యుల,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా మంటపారాధన, ,దాన్యాధివాసం, ఆదివాస హవనం,షోడశోపచార పూజ,మంగళహారతి, పల పుష్పాదివాసం, దేవి హవనం, నవగ్రహ హవనం, కల్యాణసం, మహాస్నాపనం మంగళహారతి తదితర కార్యక్రమాలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

● కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14)ః దోమ మండలపరిధిలో ని దొంగెన్నేపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తలారి ఎర్ర చంద్రయ్య మరణించారు. ఈ విషయం తెలుసుకొని తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరులను వారి ఇంటికి పంపించి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, గోపి, వెంకటయ్య, సంజీవ కుమార్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 30 కోట్లతో రోడ్ల అభివృద్ధి

- మోత్కుపల్లి నుండి వికారాబాద్ రోడ్డు సమస్యలు ఇక దూరం
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిలు

కోటపల్లి మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 14): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పదుగు బలహీన వర్గాల అభివృద్ధితో పాటు రోడ్ల అభివృద్ధి జరుగుతుందని స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం మోతుకుపల్లి నుండి వికారాబాద్ వరకు 30 కోట్ల నిధులతో నిర్మించే రోడ్డు పనులకు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోతుకుపల్లి నుండి వికారాబాద్ వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలమయం కావడంతో ప్రజలు చాలాకాలంగా ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సింగిల్ లైన్ రోడ్డు డబుల్ లైన్ రోడ్డుగా మార్చేందుకు 15 కిలోమీటర్ల మేర 30కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని, ఎందుకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అనుమతులు ఇచ్చినట్లు స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన పథకాలను దశలవారీగా అమలుపరిచి పూర్తి చేస్తామన్నారు. అనంతరం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... మోతుకుపల్లి నుండి వికారాబాద్ వరకు సింగిల్ లైన్ రోడ్డును డబుల్ లైన్ రోడ్డుగా మారుస్తూ నిర్మించే రోడ్డు పనులకు కేంద్ర ప్రభుత్వం సిఆర్ఎఫ్ కింద విడుదల చేసిన 30 కోట్ల నిధులను మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్, దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు, కోట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, కోట్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్, బిజెపి మండల అధ్యక్షులు శివకుమార్, వాహిద్, నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిని దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



కార్యదర్శిను దూషించిన వ్యక్తి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి14): మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌ని దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మహేశ్వరం పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. శుక్రవారం పోలీసు స్టేషన్‌లో పంచాయితి కార్యదర్శి దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు చేశారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో బోరు మోటర్ విషయమై గ్రామానికి చెందిన కొత్తపల్లి సిద్దులు అనే వ్యక్తి పంచాయతీ కార్యదర్శిని ఫోన్‌లో అసభ్య పదజాలంతో దూషించి గ్రామ పంచయతి కార్యాలయంలోకి వచ్చి అసభ్య పదజాలంతో దుర్భాషలడి ఆయన విధులకు ఆటంకం కలిగించాడని తెలిపారు.పంచాయతీ కార్యదర్శిని దూషించిన వ్యక్తిపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని పక్షంలో విధులను బహిష్కరిస్తామని ,చట్ట ప్రకారం కొత్తపల్లి సిద్దులుని కఠినంగా శిక్షించాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు.

# తాండూరులో గర్జించిన మాల మహానాడు నేతలు

- ఎస్‌సి వర్గీకరణ ను రద్దు చేయాలి
- నిరసన చేపట్టిన నేతలు



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): తాండూరులో మాల మహానాడు నేతలుగా ర్జించి శుక్రవారం నాడు ఆందోళనకు దిగి నిరసన చేపట్టారు. తాండూరు టౌన్‌లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వం కు వ్యతిరేకం గా నినాదాలు చేశారు ఎస్ సి వర్గీకరణ న న్యాయబద్దంగా లేదని వెంటనే రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. ఎస్ సి జాబితాలోని 59కులాలకు రిజర్వేషన్ అవకాశాలు లేకుండా ఈ దగా కోరు కాంగ్రెస్ పార్టీ సర్కార్ మెజారిటీ దళితులకు తీవ్ర అన్యాయం చేసింది అని వారు మండి పడ్డారు. మాలలను తక్కువగా జనాభా చూపి ఐదు శాతం మాత్రమే కేటాహించి ద్రోహం చేసింది అని అన్నారు. తమకు జరిగిన అన్యాయం పైన కోల్పోయిన రిజర్వేషన్‌లు పొందెందుకు తిరుగుబాటుకు సిద్ధం కావాలి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లొ మాల మహానాడు తాండూరు నియోజకవర్గం అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు శేఖర్, లాలప్ప, రాములు, సలహాదారులు మల్లప్ప తో పాటు వివిధ మండలాలకు చెందిన నేతలుఅంజిలప్ప, జగదీశ్వర్, నరేష్, మల్లేశం, రమాకాంత్, శ్రీనివాస్, కాశప్ప, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సును ఢీకొన్న లారీ



ఆర్టీసి బస్సును ఢీ కొట్టిన లారీ

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టిన సంఘటన శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని పరిగి రోడ్డులోగల పోచమ్మ గుడి వద్ద మహబూబ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు యూటర్న్ తీసుకుంటుండగా పరిగి వైపు నుండి వస్తున్న లారీ బస్సును ఢీకొట్టింది. ఈ సంఘటనలో నలుగురికి గాయాలు కాగా స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ సమస్యను తీర్చే క్రమంలో ట్రాఫిక్ పోలీసు లు ఇక్కడ యూటర్న్ కోసం ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా ప్రతిరోజు వాహనాలు యూటర్న్ తీసుకునే క్రమంలో ట్రాఫిక్‌జామ్‌తో పాటుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎప్పటి లాగే పరిగిరోడ్డులో ముందు ఉన్నట్లే రోడ్డు పునరుద్ధరణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 14) :- రైతు సంక్షేమమే లక్ష్యంగా కాం గ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, రైతును రాజుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ ఫ్రూట్ మార్కెట్ ఆవరణలో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం ఎఫ్ఎస్ సిఎస్ వారు 3 కోట్ల 25 లక్షల వ్యయంతో నిర్మించిన 5000 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల రెండు గోదాములు,1500 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల కోల్డ్ స్టోరేజిని టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రైతు సేవ సహకార సంఘాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని అన్నారు.తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం 350 కోట్ల రూపాయల టర్నోవర్ తో రాష్ట్రంలోనే ముందంజలో ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలో వసతులు సరిగా లేవని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రైతు సేవ సహకార సంఘాలు పాటుపడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 32 వేల కోట్ల రూపాయలతో రైతుల రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త ధ్యానరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, చాపల యాదగిరి, కొండ్రు స్వప్న శ్రీనివాస్, శీలం లక్ష్మమ్మ, జక్కు కృష్ణారెడ్డి, భార్గవి, సత్యనారాయణ రెడ్డి, నర్సింగ్ రావు, సంఘం సెక్రటరీ వై. రాందాస్,మున్సి పాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కదారి శ్రీలత, నాయకులు కోశికె ఐలయ్య, కందాల బలదేవరెడ్డి, సామ బీం రెడ్డి, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, ఎలిమినేటి నరసింహారెడ్డి, పూజారి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ - వెల్‌నెస్ సెంటర్, కూకట్‌పల్లిలో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరి ప్రకటించారు. మినీ హబ్ (ఎన్ హెచ్ ఎం)లో 2 పోస్టులు, వెల్‌నెస్ సెంటర్, కూకట్‌పల్లిలో 1 పోస్టు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆరోగ్య శాఖ సేవలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఈ నియామక ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.అభ్యర్థులు గుర్తింపు పొందిన విద్యాసంస్థ నుంచి డిగ్రీ లేదా సమానమైన అర్హత కలిగి ఉండాలని, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని, డేటా ఎంట్రీ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. దరఖాస్తు ఫారం ఈ నెల 17న సాయంత్రం 5:00 గంటలలోపు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారిక వెబ్‌సైట్ (https://medchal-malkajgiri.telangana.gov.in) నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. భర్తీ చేసిన దరఖాస్తుతో పాటు సంబంధిత ధృవపత్రాల జిరాక్స్ కాపీలు, రూ.500/- డీడీ (జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పేరిట) జతచేసి డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయం, ఎఫ్1, బిడిపోఏస్, అంతాయిపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చిరునామాకు సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ 17 ఫిబ్రవరి 2025 సాయంత్రం 5:00 గంటలలోపు అని స్పష్టం చేశారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ ఉమా గౌరి సూచించారు.

# వికారాబాద్‌లో పట్టుబడ్డ 26 కేజీల గంజాయి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో 26 కేజీల గంజాయి పట్టుబడ్డట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ భాస్కర్ పేర్కొన్నారు. భువనేశ్వర్ నుండి ముంబై కు వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో 26 కేజీల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. కలకత్తాలోని ప్రాంతానికి చెందిన సన్నిసేత్‌గా గుర్తించినట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీలు నిరంత ప్రక్రియ అనితెలిపారు.

పోలీసుల అదుపులో గంజాయి తరలిస్తున్న వ్యక్తి

# పోలేపల్లి జాతర ఉత్సవాలలో భక్తులకు ఏర్పాట్లు చేపట్టాలి

● ఈనెల 21న ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ● జిల్లా ఎస్పీ ,అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్


అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్


జాతర ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కొడంగల్, ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం పోలేపల్లి జాతర ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డితో కలిసి ఆలయ ప్రాంగణంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి ప్రారంభమయ్యే జాతర ఉత్సవాల్లో భాగంగా 21న ప్రధాన ఘట్టం సిడె కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానుండటంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉత్సవాల నిర్వాహణపై అధికారులు రోజువారీగా సమీక్షిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అవసరమైతే జనరేటర్ ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వైద్య శిబిరం ఏర్పాటు, అత్యవసరమైతే మందులు అందుబాటులో ఉండాలని, వైద్యులు, సిబ్బంది భక్తులకు 24 గంటలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ అధికారులు అదనంగా బస్సులు నడిపించాలన్నారు. ఆలయ పరిసరాల్లో బ్లీచింగ్ చేయించాలని, తాగునీటి క్లోరినేషన్‌తో పాటు దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. నాలుగు పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా బారికేడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం తాగునీరు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిలు సిద్ధం చేయాలన్నారు. కంట్రోల్ రూం ఏర్పాటుతో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖల వారీగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపడుతుందని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి పోలెపల్లి ఎల్లమ్మ దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ వెంబడి ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి, చైర్మన్ జయరాములు, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.


పోలెపల్లి ఎల్లమ్మ దేవతకు పూజలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

# నాగారం పాఠశాలలో ఉచిత కళ్లజోళ్ల పంపిణీ

● రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం : చంద్రారెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు, కళ్లు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో అధికంగా పేద విద్యార్థులు చదువుతుంటారు. వారికి ఇలాంటి సేవలు అందించడంతో విద్యాభివృద్ధికి మద్దతుగా నిలుస్తుంది. రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమైనవి అని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, రాంపల్లి, జవహర్ నగర్, దమ్మాయిగూడ పాఠశాలలకు కూడా ఈ సేవలను విస్తరించాలని సూచించారు. రోటరీ క్లబ్ సభ్యులు రాజగోపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు చక్కగా చదివి భవిష్యత్తులో ఎదగాలి. మేము వీలైనంత వరకు విద్యాభివృద్ధికి తోడ్పడతాం అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని రాజకృష్ణ, అరుణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ.సీ. రాములు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 14): దోమ మండల పరిధిలో ని గుముడాల గ్రామానికి చెందిన కురువ ఆటో దస్తప్ప అనారోగ్యంతో మరణించారు. మరణ వార్త తెలుసుకున్న గ్రామ పెద్దలు మనసున్న మారాజుడి, జగత్ రెడ్డి, మానవత్వంతో అంత్యక్రియలకు తన వంతు సాయంగా రూ. 5000 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ నాయకులు, కురువ సంఘం అధ్యక్షులు, అగ్ని కుమార్, బోయిని వెంకటయ్య సాత్నూరి మైపాల్,కురువ తిరుపతయ్య, బి ఆర్ ఎస్ కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగం



కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 24 నుండి మార్చి 1 వరకు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఆలయ ఛైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఈవో సుధాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ జగపతి బాబు ఎగ్జిబిషన్ గ్రౌండ్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లను ప్రారంభించారు.అధికారుల వివరాల ప్రకారం, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని అవసరమైన సౌకర్యాలు, పార్కింగ్, రహదారుల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన అదనపు ఏర్పాట్లు కూడా చేపట్టనున్నారు.

## మరోసారి కుల గణన చేపట్టడం హర్షణీయం

● బత్తుల కిషోర్ యాదవ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పించడాన్ని శామీర్‌పేట మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్ హర్షించారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ... ఇటీవల నిర్వహించిన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనలేదని, వారి వివరాల నమోదుకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు ప్రభుత్వం సర్వే చేపట్టనుందని తెలిపారు. అర్హులంతా తప్పక ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పాలనలో బీసీల జీవన ప్రమాణాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రకమని ప్రశంసించారు. బీసీ ఉద్యమాల దీర్ఘకాల పోరాటాలకు దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు.

## సింగిరెడ్డి దంపతుల రజతోత్సవం

● సంతోషం నింపిన స్నేహ సమ్మేళనం


మాజీ కౌన్సిలర్ రజిని వేణుగోపాల్ రెడ్డికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): తూముకుంట మున్సిపాలిటీ 3వ వార్డు మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి రజిని - వేణుగోపాల్ రెడ్డి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం అత్యంత ఉత్సాహంగా, ఆత్మీయత నిండిన వాతావరణంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యంలో మున్సిపాలిటీకి చెందిన ప్రముఖులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు హాజరై, దంపతులను అభినందించారు. ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, పరమేష్ యాదవ్, రజనీకాంత్ రెడ్డి, కిరణ్ పంతులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహ బంధాలు నెరసిన ఈ వేడుక ఆనందపు అనుభూతులను మిగిల్చింది.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న జంగయ్య ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆదక్షుడుగా జక్కిడి శివచరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుల్కచర్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చింతకాయల జంగయ్య ముదిరాజ్ పాల్గొని శివచరణ్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ కృషి చేస్తున్నదని తెలిపారు.

సూర్య
www.suryaa.com

శనివారం
15 ఫిబ్రవరి 2025

# మీరు రావటం నాకు వెయ్యి ఏనుగుల బలం : అర్చకులు రంగరాజన్

▶▶ ఏ మత విశ్వాసాలైనా అందరూ సమానం అనే భావన కలిగి ఉంటాయి... మాజీ ఎంపీ నేతకాని వెంకటేష్ ▶▶ అర్చకులు రంగరాజన్ రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి ఉన్నారు ▶▶ సమానత్వాన్ని మాటల్లో కాకుండా ఆచరణలో ప్రబోధిస్తున్నారు ▶▶ ఇలాంటి అర్చకులు ఏ మతంలో ఉన్న వారిని కాపాడుకునే బాధ్యత మా పైన ఉంది ▶▶ రాష్ట్ర ప్రభుత్వం దోషులను శిక్షిస్తే వేరొకరికి వణుకు పుట్టాలి ▶▶ నిందితులపై నాన్ బెయిల బుల్ కేసులు పెట్టండి వదిలేస్తే ప్రభుత్వం విఫలమైనట్టే మందకృష్ణ మాదిగ ▶▶ సమ సమాజమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అర్చకులు రంగరాజన్‌కు ప్రభుత్వం అండగా ఉంటుంది : భీమ్ భరత్





మొయినాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 14): ఏ మత విశ్వాసాలైనా సమాజంలో అందరూ మనుషులేనని అందరూ సమానమే అన్న భావన కలిగి ఉంటాయని సమానత్వం అనే భావన మాటల్లో చూపిస్తే చిల్కూర్ బాలాజీ టెంపుల్ దేవాలయ అర్చకులు రంగరాజన్ ఆచరణలో చూపిస్తున్నారని అలాంటి వ్యక్తి పై కొందరు గుండగులు దేవుని పేరు అడ్డం పెట్టుకొని రామరాజ్యం పేరుతో అర్చకుడిపై దాడి చేయడాన్ని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రంగా ఖండించారు ఆయన మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ టెంపుల్ ఆలయ అర్చకుడి ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించి యోగక్షేమాలు కనుక్కొని దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో మనుషులందరూ సమానమేనని చెప్పేవారు ఇద్దరు ఉన్నారు కానీ చిలుకూరు బాలాజీ టెంపుల్ దేవాలయ అర్చకులు రంగరాజన్ మనుషులంతా సమానమనే మాటతో సరిపెట్టకుండా దాన్ని కార్యాచరణలో ప్రబోధించడం జరుగుతుందన్నారు రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి సమాజంలో అసమానతలు లేకుండా నిర్మూలించాలనే ఉద్దేశంతో వారి బోధనలు సాక్షాలు కనిపిస్తున్నాయన్నారు అలాంటి వ్యక్తులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు రామరాజ్యం పేరుతో అర్చకుడ్నిపై చేసిన రఘువీరారెడ్డి అరాచకాలు ఇప్పటికే చాలా ఉన్నాయని సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ అధికారులను బెదిరించడం సొంతగా అతడే సెక్షన్లు తయారు చేయడం భారత రాజ్యాంగ ప్రకారం చట్టాల్లో ఉన్న ఐపిసి సెక్షన్లు సరైనవి కావాలి తాను సొంతంగా సెక్షన్లు తయారు చేసి తోలు తీయడానికే నేను వచ్చానని చెప్పడం పౌర సమాజాన్ని భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఉన్నాయని అన్నారు సైకో వ్యక్తులను పోలీసులు కష్టడికి నాన్ బెల్లబుల్ కేసులు పెట్టాలన్నారు రామరాజ్యం పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్న సంస్థను రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసి ఆ సమస్త ను కూకటి వేళ్లతో పీకి వేయకపోతే ఇలాంటి సైకో వ్యక్తులు మరెందరో తయారవుతారు అన్నారు కాంగ్రెస్ పాలనలో ప్రజలకే కాదు దేవుడి గుళ్లో పూజ చేసే పూజారులకు సైతం రక్షణ లేకుండా పోయిందని భావన ప్రజల్లో కలుగుతుందన్నారు ఈ ఘటనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొని ఆ సంస్థ కూకుట వీర్లతో పీకి వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సైకో రఘువీరా రెడ్డి ఆచకాలను ఎవరైనా సమర్థిస్తే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు ఏది ఏమైనా సమాజ హితము కోరే వారికి ఎమ్మార్పీఎస్ సంస్థ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎంపీ నేతకాని వెంకటేష్ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన బీమ్ భరత్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ పృద్వి ఇస్మాయిల్ దరువు ఎల్లన్న మిట్టపల్లి సురేందర్ రావు గళ్ళ బాబు పెంటనోళ్ల నరసింహ బ్యాలతా శివశంకర్ మొయినాబాద్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వండిగారి మహేందర్ మాదిగ ఊరంట్ల ప్రవీణ్ మాదిగ దార్కుపల్లి రాజు చిలుకూరు గ్రామ యూత్ వీరేష్ ఉపాధ్యక్షులు శేఖర్ వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

మతాలకు అతీతంగా అర్చకుడికి ఆదరణ అర్చకుడిని పరామర్శించిన ముస్లిం సామాజికవేత్తలు

సమాజంలో మతాలు వేరైనా సారము ఒకటేనని ఏ మత గ్రంథమైన దేవుడి గురించే బోధిస్తుందని ప్రతి మానవుడు సన్మార్గంలో నడవాలని సమాజంలోని ప్రతి మత బోధకుడు బోధిస్తాడని రాత్రి పగలు దైవ సేవలో ఉండే అర్చకుడిపై దాడి జరగడం దురదృష్టకరమని ముస్లిం సామాజికవేత్తలు కాళిదా పర్వీన్ అన్నారు దేవాలయ అర్చకులు రంగరాజన్ ఘటన జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకొని ఆయన పరామర్శించారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సురారం వైష్ణవి నగర్ లో శ్రీ లక్ష్మి గణపతి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు నేటి నుండి 16వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ వేడుకల్లో భాగంగా 14వ తేదీన ఉదయం 8 గంటలకు గోపూజ, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశన, ఋత్వికరణ, దీక్షాధారణ, మాతృాఎకాస్థాపన, అఖండస్థాపన అంకురార్పణ, మూలమంత్ర జపము, యాగశాలా సంస్కారము, ప్రవేశం నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు యోగిని, వాస్తు, క్షేత్రపాల, నవగ్రహ, సర్వతోభద్ర మంటపారాధనలు, ప్రధాన కలశస్థాపన, వాస్తు పర్యగ్ని కరణ, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు అగ్నిప్రతిష్ఠాపన, గణపతి హోమం, దీక్షా హోమాలు, మూల మంత్ర హోమాలు, సాయంత్రం 6.30 గంటలకు యంత్రములకు, విగ్రహాలకు పంచగవ్య పంచామృాఎత జలాధివాసములు, సాయంత్రం 8 గంటలకు హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు. 15వ తేదీన ఉదయం 8 గంటలకు మంటపపూజలు, విగ్రహములకు, యంత్రములకు మహాస్నపనం, అమ్మవారికి చండీహోమం, మూలమంత్ర హోమాదులు తీర్థప్రసాద వితరణ జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు విగ్రహములకు, యంత్రములకు, ధాన్యాధివాసము, పుష్పాధివాసము, శయ్యాధివాసము, ఫలాధివాసములు, రాజోపచారముల హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 16వ తేదీన ఉదయం 8 గంటలకు మంటపపూజలు, అధివాస హోమాధులు, ఉదయం 9 గంటలకు గర్తన్యాసము, బీజన్యాసము, ధాతున్యాసము, రత్నన్యాసము. ఉదయం 10 గంటలకు యంత్రస్థాపన, విగ్రహస్థాపన, కళాన్యాసము, నేత్రోన్మీలనము, మహాబలినివేదన, జయాది హోమం, మహా పూర్ణాహుతి. మధ్యాహ్నం 12 గంటలకు ఆశీర్వచనము, తీర్థ ప్రసాదం, అన్నప్రసాద కార్యక్రమములు జరుగును. భక్తాదులందరు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృాఎపాకటాక్షములు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# టి.ఎస్.ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేసిన మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లే లక్ష్యంతో రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్‌లు రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. జనవరి 28వ తేదీన జరిగిన టిజిఎస్ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ 11వ రాష్ట్ర మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్‌రెడ్డి రాంరెడ్డి ఉద్యోగుల సమస్యలను త్వరలోనే మంత్రి దృష్టికితీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీ వేణు గోపాలస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త ఠాగూర్ రాజేందర్ సింగ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు నార్ల కంటి శ్యాం కుర్మా, కుంట వేణు ముదిరాజ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, మొహమ్మద్ రషీద్, కోటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతర మహోత్సవాలకు ఈటలకు ఆహ్వానం



దుండిగల్ మేజర్ న్యూస్ : బౌరంపేట్ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మల్లన్న జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం బౌరంపేట్ గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లన్న జాతర మహోత్సవాలతో పాటు బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ, ప్రజా మన్ననలు చూరగొంటున్న బీజేపీ కార్యకర్త దుండిగల్ అనిల్ వివాహానికి రావాల్సిందిగా వారు ఆహ్వానించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృాఎష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎలసాని యాదగిరి యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బీ. బుచ్చిరెడ్డి, బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి, డి. ప్రభాకర్ రెడ్డి, జంగం శివకుమార్, అందె అశోక్, గొటికె శివ కుమార్, వంశీ కృాఎష్ణ, సిహెచ్ నరేష్, కొమ్ము కృాఎష్ణ బాలగారి మల్లేష్, బాలకృాఎష్ణ, దుండిగల్ బీజేపీ నాయకులు ఆకుల విజయ్, అనిల్ ముదిరాజ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా సమితి 2025 నూతన డైరీ, క్యాలెండర్ ను శుక్రవారం వనస్థలిపురి సి.ఐ శ్రీనివాస్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సీ. ఆర్. పి. ఎస్. రంగారెడ్డి జిల్లా అద్యక్షులు గంగం శివశంకర్, సామాజిక కార్యకర్త, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, ఇంటర్మీడియట్ బోర్డు రిటైర్డ్ అధికారి ఎం. సారంగపాణి, పగోటి తేజేశ్వర్‌రావు, మైనార్టీ నాయకులు రషీద్, దన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.